క్లుప్తంగా

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన


ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠాపన చేస్తున్న అర్చకులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి దేవాలయ సముదాయంలోని క్షేత్రపాలక ఆంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణలో భాగంగా గురువారం సీతారాముల పంచలోహ విగ్రహస్థాపన, శిఖర కలశ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాతలు తూర్పునూరి కుటుంబ సభ్యులు విక్రంసింహగౌడ్, విజయసింహగౌడ్‌ల సహకారంతో ఆలయ పునరుద్ధరణ చేపడుతున్నట్లు ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వరచారి, పోరెడ్డి జంగారెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎల్‌బీనగర్: అభివృద్ధి పనులను చేసే కాంట్రాక్టర్లు ఆయా పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించేలా చూడాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులను ఆదేశించారు. సాహెబ్‌నగర్ పాత గ్రామంలో గురువారం రాత్రి సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన విషయాన్ని తెలుసుకున్న ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములైతే పనులు మరింత నాణ్యతగా ఉంటాయన్నారు. బస్తీ నేతలు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నవీన్, ఆదర్శ్, రవికుమార్, పరమేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన కుకుట్ల జంగయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ జంగయ్య మృతదేహానికి నివాళులర్పించారు. దహన సంస్కరాల నిమిత్తం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించగా, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ రూ.3 వేలు అందించారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు రాంచంద్రయ్య, వెంకటయ్య, ఇర్షాద్, అంజి, నాగార్జున్, మహేశ్, మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు సాయం అందించింది. పట్టణానికి చెందిన నిరుపేద మహిళ వాణికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్వింటాల్ బియ్యం, 3 నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగిళ్ల జగన్, మహేశ్, కుమార్‌గౌడ్, శివ, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలకు చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని పలువురి నిరుపేదల ఇండ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూత నందించి అండగా ఉంటున్నాడు. మండలంలోని యడవల్లిలో అలివేలు, నిర్మల, కృష్ణ, గుద్దేటి మల్లమ్మ, జంగమ్మ ఇంటి నిర్మాణాలకు గురువారం ట్రస్టు సభ్యులచే స్టీల్, ఇటుక, ఇసుక, సిమెంట్ తదితర మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో లింగయ్య, మల్లేష్, లక్ష్మమ్మ, పుల్లమ్మ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

తుర్కయంజాల్: నేటి జీవన విధానంలో యుక్త వయస్సులో ఉన్నవారికి కూడా హార్ట్ ఎటాక్ రావడం వంటివి చూస్తున్నాం. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ చేయడం వల్ల వారి ప్రాణాలను కాపాడిన వారవుతామని కామినేని హాస్పిటల్ వైద్యులు డా. శ్రీగాల దేవిజన్ అన్నారు. విద్యానగర్‌లోని వివేకానంద గవర్నమెంట్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం ఇంజాపూర్‌లో గ్రామస్తులకు, వలంటీర్లకు సీపీఆర్‌పై బొమ్మల సహాయంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.చిన్నబాబు పాల్గొన్నారు.

సామాజిక స్పృహతో మెలగాలి

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో మెలగాలని బీఆర్ఎస్ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య అన్నారు. చింతపల్లిగూడ ఎక్స్‌రోడ్డు వద్ద పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అమరేందర్‌రెడ్డి స్మారకార్థం కుటుంబ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయగా.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్‌తో కలిసి జంగయ్య ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.


మీర్‌పేట: కల్యాణ వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి


మహేశ్వరం: ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో..


మీర్‌పేట రాఘవానగర్ కాలనీలో కల్యాణోత్సవం

నేత్రపర్వం.. రాములోరి కల్యాణం

మహేశ్వరం: మండలంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని గురువారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీరామ నామస్మరణలో ఆలయాలు మార్మోగాయి. మండలంలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, హారతి, కుంకుమార్చన, పుష్పాలంకరణ నిర్వహించారు. కల్యాణ మహోత్సవ అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకలో ఆలయ ట్రస్టీ సభ్యులు కే రఘుమారెడ్డి, కే ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ అనితారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, ధర్మకర్తలు అంజయ్య, సాడయ్య, శ్రీశైలం, భారతి, శివకుమార్, శంకరయ్య, వెంకటేశ్వర్లు, శర్మ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ మండల కేంద్రంలో కొలువుదీరిన బంగారు మైసమ్మ కాశీ వైద్యనాదేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ ట్రస్టీలు బీ బాలకిషన్, ఏ అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. హుడాకాంప్లెక్స్ రామాలయంలో కనుల పండువగా జరిగిన సీతారాముల కల్యాణంలో మంత్రి సబితారెడ్డి పాల్గొని ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజకుమార్ గుప్తా మంత్రిని ఘనంగా సత్కరించారు. బంగారు మైసమ్మ ఆలయ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ వేడుక అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.


మహేశ్వరంలోని గడికోట ఆలయంలో..

వైభవంగా కల్యాణ వేడుక

పహాడీషరీఫ్: నగర శివారు గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. మామిడిపల్లి ద్యాసాంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప ఆలయ ధర్మకర్త జగదీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు శివకుమార్, పవన్‌కుమార్ యాదవ్, గ్రామ నాయకులు నరేందర్‌గౌడ్, కృష్ణారెడ్డి, వాసుదేవారెడ్డి, సతీష్‌గౌడ్, ధర్మారెడ్డి, నందీశ్వర్ తదితరులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీ మాజీ చైర్మన్ బీ గోపాల్ యాదవ్ పర్యవేక్షణలో జరిగిన కల్యాణ మహోత్సవంలో నాయకులు పీ నరేష్ యాదవ్, జీ గణేష్ గౌడ్, డి.వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జల్‌పల్లి శ్రీరాం కాలనీలోని సీతారామస్వామి దేవాలయంలో నిర్వాహకులు నాగభూషణం, డీ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరాం కాలనీ అభయాంజనే స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. జల్‌పల్లిలోని శివ రామాంజనేయ స్వామి ఆలయంలో కనుల పండువగా కల్యాణాన్ని నిర్వహించారు.

మీర్‌పేట మండలంలో..

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని ఆలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. జిల్లెలగూడ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కల్యాణ వేడుకలో మంత్రి సబితారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ ఏ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు బీ రాజేందర్‌రెడ్డి, పీ పద్మ, వీరప్ప, అనిల్‌గౌడ్, మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వరచారి, సుమలత, పీ జంగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని తుక్కుగూడ, మంఖాల్, ఇమామ్‌గూడ, రావిర్యాల, సర్దార్‌నగర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవారి కల్యాణ వేడుకను తిలకించారు.

అమీర్‌పేట్ ఆలయంలో..

అమీర్‌పేట్: మండలంలోని అమీర్‌పేట్ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, సర్పంచ్ బీ శ్రీశైలం గౌడ్ స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 10:45 నిమిషాలకు కల్యాణం జరిపించారు.


మహేశ్వరం: మన్సాన్‌పల్లిలో సీతారాముల కల్యాణం


అల్మాస్‌గూడ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో..


మీర్‌పేట: శివసాయినగర్ లక్ష్మీగణపతి ఆలయంలో..

శ్రీరాముని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

మంత్రి సబితారెడ్డి


తుక్కుగూడ: తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న మంత్రి సబితారెడ్డి

తుక్కుగూడ: రాష్ట్ర ప్రజలపై శ్రీరాముడి ఆశీస్సులు నిత్యం ఉండాలని మంత్రి సబితారెడ్డి కోరారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని గార్డేనియా గ్రోవ్ విల్లాస్ రాంకీ డిస్కవరి సిటీలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలకు హాజరయ్యారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొన్ని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీతారాముల కల్యాణంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకను తిలకించడం ద్వారా సర్వ దోషాలు తొలగి పోతాయన్నారు. కార్యక్రమంలో పూజారులు, రాంకీ సిటీ వాసులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.


పహాడీషరీఫ్: మామిడిపల్లిలో..


హుడాకాంప్లెక్స్: బంగారు మైసమ్మ ఆలయంలో..


తుక్కుగూడ: రావిర్యాలలో ..

సీపీఆర్‌తో గుండెకు ప్రథమ చికిత్స

డాక్టర్ ప్రతిభాలక్ష్మి

మంచాల: సీపీఆర్ పద్ధతి ద్వారా గుండెకు ఆక్సిజన్‌ను అందించి, ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ ప్రతిభాలక్ష్మి చెప్పారు. గురువారం మంచాలలో సిటీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, ప్రజలకు సీపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ హార్ట్ ఎటాక్ యాక్సిడెంట్‌లో.. మనిషి ఆక్సిజన్ తీసుకోలేనప్పుడు గుండె ఆక్సిజన్ పంపిణీ ఆగిపోయే సమయంలో ప్రథమ చికిత్స ద్వారా సీపీఆర్ పద్ధతితో ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అదే విధంగా మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిస్తే.. చెట్లు కూడా బాగా పెరుగుతాయని వెల్లడించారు. చెట్ల నరికి వేత కూడా తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు తిరుపతి, చంద్ర కీర్తి, జయ కాగడ, నాగరాజు, మీడియా కమిటీ చతుర్వేద్ ఈరమ్మ, రాకేశ్ పాల్గొన్నారు.


మంచాలలో మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఆయుష్మాన్ భారత్‌లో చేరండి

ఉప సర్పంచ్ అనిల్


అవగాహన కల్పిస్తున్న అనిల్

తలకొండపల్లి: కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రేషన్ కార్డు ఉండి 0 నుంచి 80 ఏళ్ల వరకు వయస్సు ఉన్నవారందరూ ఆయుష్మాన్ భారత్‌లో చేరడానికి అర్హులన్నారు. వీరికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో సైతం రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం ఉంటుందని చెప్పారు. ఈ పథకంలో చేరడానికి ఈనెల 31 చివరి గడువన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శాంతకుమారి, యాదయ్య, శ్రీను, గోవింద్, నవీన్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం


రాఘవేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: దేవాలయాల అభివృద్ధికి ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధి కోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయ అభివృద్ధికి రూ.3 లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రాఘవేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రాం, ఎంపీటీసీ కుమార్, ఉపసర్పంచ్ దారెడ్డి అంజన్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సత్యం, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

చాదర్‌ఘాట్: దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎంబిఎం పార్టీ ఓల్డ్‌మలక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు షఫియుద్దీన్ తెలిపారు. గురువారం పార్టీ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పలువురు దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షఫీయుద్దీన్ మాట్లాడుతూ... దివ్యాంగులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. నెలకు ఒకసారి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు అందేలా ఎంఐఎం పార్టీ తరుపున కృషి చేస్తామన్నారు.

వైభవంగా రథోత్సవం

కడ్తాల్: కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని రామాలయంలో కొలువైయున్న శ్రీ కోదండ రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి రథోత్సవ వేడుక వద్దకు తీసుకువచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అధిష్టించారు. రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీచర్లు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం కాంట్రాక్ట్ రెసిడెన్స్ టీచర్ల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్స్ టీచర్లకు సంబంధించిన 12 నెలల వేతనాలు చెల్లించుటకు ఆమోదం తెలిపి, ఉత్తర్వులు ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు మంత్రి సత్యవతి రాథోడ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలరాజు, ఉపాధ్యాయులు నయిముద్దీన్, సరిత, సంతోష్‌కుమార్, శ్రావన్‌కుమార్, మంజుల, రమ్య, భగవతి, వెంకటయ్య ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆమనగల్లు: పట్టుదల, క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఇన్నియేటివ్ మోరల్ కల్చర్ ట్రైనింగ్ ఫౌండేషన్ కార్యదర్శి రామ్మూర్తి కోరారు. ఆమనగల్లు పట్టణంలోని వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ..చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివేక విద్యాభారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమూద్, కరస్పాండెంట్ గోలి శ్రీనివాస్, అడ్వైజర్లు శివలింగం, ఎ.వి.శర్మ, ఉపాధ్యాయులు మల్లేశ్, అజ్ర, విజేందర్, సాయి, ప్రవీన్, స్వప్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయలతో విద్యార్థులు

కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

- పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పనులా?
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌పై బీజేపీ నేత ఆచారి ఫైర్


సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: మున్సిపాలిటీ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా ఆమనగల్లు పట్టణంలో మంత్రి కేటీఆర్ చేపట్టనున్న పర్యటనను అడ్డుకుంటామని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఆచారి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ స్థానికంగా జరిగే అభివృద్ధి పనుల విషయమై పాలకవర్గానికి ఎటువంటి సమాచారం ఇవ్వటంలేదని మండిపడ్డారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 2017లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.15 కోట్లు ప్రభుత్వం నుంచి గ్రాంట్‌గా మంజూరు చేయించారని చెప్పారు. గతంలో మున్సిపాలిటీ పాలకవర్గం రూ.15 కోట్లతో చేపట్టే పనులకు సంబంధించి ప్రణాళిక రూపొందించి ఆమోదించిందని ఆయన వివరించారు. గత ఏడాది పనులకు సాంకేతిక అనుమతులు రాగా ఆరు నెలల క్రితం టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించే సమయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులను ఆపించారని ఆరోపించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్.. పాలకవర్గానికి కనీస సమాచారం ఇవ్వకుండా ఆయా పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏప్రిల్ 3న నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ శంకుస్థాపనకు మంత్రి కేటీఆర్ వస్తున్నట్లుగా ఎమ్మెల్యే ప్రకటించారని ఆయన చెప్పారు. గిరిజనుడైన చైర్మన్‌ను అవమానించేలా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ పదవీకాలం పూర్తికావస్తున్నా మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక్కరూపాయి తీసుకురాలేదని ఆరోపించారు. సాకిబండతండా సమీపంలో ప్రజాభిప్రాయం సేకరించకుండా మైనింగ్ పనులకు అనుమతి ఇచ్చారని దీనివల్ల గిరిజనుల పంటపొలాలు, ఇళ్లు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. మైనింగ్‌లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భాగస్వామి అని.. అందుకే గిరిజనులు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సమావేశంలో చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీధర్, మాజీ ఎంపీపీ వెంకటయ్య, బీజేపీ నాయకులు శ్రీను, యాదగిరి, రవి, నర్సింహ, పాషా తదితరులు పాల్గొన్నారు.